శివయ్యా.. నీకు మొక్కేమయ్యా...


శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి


దేవుడితోటలో.. పాలాభిషేకం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్


శివరాత్రి వేడుకల్లో.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం శివాలయాలు శివనామస్మరణంతో మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు తరలివచ్చి అఖండ ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ స్వామివారిని దర్శించుకొని.. పూజలు నిర్వహించారు. శివలింగాలకు పాలాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ తమ భక్తిప్రపత్తిని చాటుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

–చిక్కడపల్లి/ముషీరాబాద్/అంబర్‌పేట్/కవాడిగూడ/కాచిగూడ/నల్లకుంట/సుందరయ్య విజ్ఞాన కేంద్రం


భోలక్‌పూర్ భవానీశంకర ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఈఓ జ్యోతి


దోమలగూడలో..మహాభిషేకంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్


ఆంజనేయస్వామి ఆలయంలో.. టీపీసీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు


కాచిగూడ లింగంపల్లిలోని శివాలయంలో.. సీనియర్ కాంగ్రెస్ నేత, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు


చెప్పల్‌బజార్ శివాలయంలో.. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దాత్రిక్ నాగేందర్ బాబ్జీ తదితరులు


ప్రేమ్‌నగర్‌లో శివరాత్రి వేడుకల్లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్


న్యూరామాలయం ప్రాంగణంలో సామూహిక మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు


స్వామి వారికి పూజలు చేస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్

28న ఉచిత సామూహిక ఉపనయనాలు

చిక్కడపల్లి: ఈ నెల 28న అఖిల బ్రాహ్మణ సమాజ అభివృద్ధి సంస్థ(ఏబీసీడీఓ) చిక్కడపల్లి ఆధ్వర్యంలో బ్రహ్మణ 40వ ఉచిత సామూహిక ఉపనయనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంస్థ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28వ తేదీన కీసరలోని అన్నపూర్ణ బ్రాహ్మణ నిత్యాన్నదాన సంత్రంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు ఫోన్: 93906 46539, 98661 54760లలో సంప్రదించవచ్చు.

'మహిళారత్న'కు మేజర్ జయసుధ ఎంపిక



కాచిగూడ: ప్రముఖ సంఘ సేవకురాలు, ఎన్‌సీసీ ఆఫీసర్, కస్తూర్బా మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మేజర్ డి.జయసుధను మహిళా రత్న పురస్కారం –2024కు ఎంపిక చేసినట్లు సౌత్ ఇండియా అడ్వకేట్స్ జాక్ అధ్యక్షుడు సుధా నాగేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు(శనివారం) బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా చేతుల మీదుగా ఈ అవార్డును జయసుధకు అందజేయనున్నారు.

స్టార్ మహిళా అవార్డులు అందజేత

చిక్కడపల్లి: అవని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా త్యాగరాయగానసభలో నిర్వహించిన స్టార్ మహిళా అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ రంగాల నుంచి ఎంపిక చేసిన ప్రముఖ మహిళలకు అవార్డులు ప్రదానం చేశారు. దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడంలో మహిళలు తమదైన పాత్ర పోషిస్తున్నారని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ నారాయణ, కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలచారి, నిర్వహణ సంస్థ అధ్యక్షురాలు ఎస్.విజయ, ప్రముఖులు ఆనంద్‌రెడ్డి, పాండురంగ నాయక్, చంద్రజయ, సాజిదాఖాన్, కరుణకుమారి, శిరీష, గిరిబాల, ప్రియంవద, సురేఖ, వినీత రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ల సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో పాల్గొన్న భూపతి వెంకటేశ్వర్లు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీపీఎస్‌కే ఆధ్వర్యంలో రచన ముద్రబోయిన అధ్యక్షతన శుక్రవారం ట్రాన్స్‌జెండర్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీలో ఉన్న దాదాపు రెండు లక్షల మంది భిక్షాటన చేస్తున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని, చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మార్చి 31న ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అలయన్స్ ఇండియా సాహస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ సభ్యులు కొసర మధు, సింధు, కిరణ్‌కుమార్, మోనాలిసా తదితరులు పాల్గొన్నారు.

'లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీదే విజయం'


డిజిటల్ వాహనాలను ప్రారంభిస్తున్న చింతల రాంచంద్రారెడ్డి

కాచిగూడ: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ మరోసారి విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. బీజేపీ నగర కార్యాలయం వద్ద శుక్రవారం బీజేపీ డిజిటల్ వాహనాలను బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సి.కృష్ణ యాదవ్, ఆనంద్ గౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు కన్నె ఉమ రమేశ్‌యాదవ్, వై.అమృత, శ్యామ్‌రాజ్, బుచ్చిరెడ్డి, చిట్టి శ్రీధర్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, ఎ.యశ్వంత్ పాల్గొన్నారు.

నర్తకి ఉషా గాయత్రికి పురస్కారం

నల్లకుంట: ప్రముఖ కూచిపూడి నర్తకి మద్దాలి ఉషాగాయత్రికి సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఈమేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉషాగాయత్రికి శ్రీ సరస్వతి సంగీత విద్యాలయం ప్రిన్సిపాల్, పంచశత వీణాగాన రత్న పోపూరి శ్రీనివాస శర్మ, మ్యూజిక్ టీచర్స్ యశస్విని, తేజస్విని శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు ఉషాగాయత్రి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై వీల్‌చైర్‌కే పరిమితం కావడం బాధాకరమన్నారు.

అన్ని రంగాల్లో మహిళలే మార్గదర్శకులు


సమావేశంలో మాట్లాడుతున్న డా.వరలక్ష్మి

కాచిగూడ: అన్ని రంగాల్లో మహిళలు మార్గదర్శకులుగా రాణించాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా మెంబర్ డాక్టర్ నరాల వరలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐసీఎస్‌ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, బ్యాంకులు ఇచ్చే ఫైనాన్స్ స్కీమ్స్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ విజ్జులత, ఐసీఎస్‌ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణ గుప్త, వెంకట రమణ, మహాదేవ్, లలితాదేవి, శిల్పాబంగ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమాలు

కవాడిగూడ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియంలో వాసవి ఆర్ట్స్, సాయి ఫర్ హ్యూమానిటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి నేత్రదాన శిబిరం, భక్తి పాటల సంగీత విభావరి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత సహ సంపర్క్ ప్రముఖ్ అంబరీష్ సింగ్, తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శాలివాహన పండరీనాథ్‌తో పాటు నిర్వాహకులు తెలంగాణ విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క్ ప్రముఖ్ డాక్టర్ జి.వెంకటేశ్వరరాజు, ఎదుమోహన్ హాజరయ్యారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

కాచిగూడ: ఐఎన్‌టీయూసీ 3194 పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐపీఎం యూనిట్ అధ్యక్షుడు ఆర్.జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఫీవర్ హాస్పిటల్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుజిత్ గాంధీ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐపీఎం కోశాధికారి రాపోల్ నరేశ్, అబ్దుల్ మజీద్, గంధం బాలరాజు, సోమేశ్వర్ రావు, సాయిలు, సురేందర్, భరత్, ఆంథోని, మాయ కరీనా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అఖండ జ్యోతి యాత్ర ప్రారంభం


యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

కాచిగూడ: లక్ష్మీనరసింహ స్వామి 30వ అఖండ జ్యోతి యాత్రను శుక్రవారం బర్కత్‌పురలో యాదాద్రి భవన్ వద్ద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రత్యేక పూజలు చేసి యాత్ర రథాన్ని కొద్ది దూరం నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖండ జ్యోతి రథయాత్రకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే యాత్రకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ.. కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. రథయాత్ర ఈనెల 11వ తేదీ నాటికి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రామకృష్ణారావు, డీఈఓ భాస్కరశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, యాత్ర కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు డాక్టర్ ఎల్లంపల్లి బుచ్చిరెడ్డి, శ్రీకాంత్ పడాల, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్, ఎ.సూర్య ప్రకాష్ సింగ్, పి.సురేశ్, ఏఈఓ రఘు పాల్గొన్నారు.

షీరో సంస్థకు ఉత్తమ పురస్కారం


పురస్కారం అందుకుంటున్న సంస్థ కోఆర్డినేటర్ విజయ్‌వర్మ

కాచిగూడ: దక్షిణాది రాష్ట్రాలలో రెండు వేలకు పైబడి మహిళలు తమ వంటకాలతో ఇంటి నుంచే స్థిరమైన ఆదాయం పొందేలా చేయూతనిస్తున్న షీరో హోమ్ ఫుడ్ సంస్థను 'ఉత్తమ హోమ్ ఫుడ్ అండ్ మహిళా ఉపాధి' పురస్కారం వరించింది. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలివేట్స్ ఎలైట్ సంస్థ వ్యవస్థాపకుడు రవికిశోర్ షీరో హోమ్ ఫుడ్ మహిళా సాధికారికత సంస్థ కోఆర్డినేటర్ పి.విజయ్‌వర్మకు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌వర్మ మాట్లాడుతూ.. సంస్థ వ్యవస్థాపకులు తిలగరసు, జయశ్రీ మూడేళ్ల క్రితం ప్రారంభించిన షీరో ఉచిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటి వరకు 2 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించామన్నారు. భవిష్యత్తులో మిలియన్ మంది మహిళలకు ఉపాధి ఇవ్వడమే సంస్థ లక్ష్యమని చెప్పారు. తెలుగు రాష్ట్రాల మాస్టర్ ఫ్రాంచైజీ ఓనర్‌గా వ్యవహరిస్తున్న సువర్ణాదేవికి ఈ అవార్డు దక్కడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జాతీయ ఫిలిం సెన్సార్‌బోర్డు మెంబర్ సిద్ధవతం ప్రసన్నలక్ష్మి, మిసెస్ ఇండియా 2022 షెర్రీ తదితరులు పాల్గొన్నారు.

'మహిళాభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ మాదే'


కేక్ కట్‌చేస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ తెలంగాణ మహిళా విభాగం నాయకులు

కవాడిగూడ: దేశంలో మహిళల హక్కుల రక్షణ, వారి అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ ఆమ్ ఆద్మీ అని ఆ పార్టీ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమ్‌ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమ మాట్లాడుతూ... మహిళల కోసం మొట్టమొదటి సారిగా దేశంలో ఉచిత ప్రయాణం కల్పించిందిన ఆమ్ ఆద్మీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యమున, ఉపాధ్యక్షులు హర్షియా ఖాన్, సహాయ కార్యదర్శులు దేవిక, మౌనిక, విద్యార్థి విభాగం నాయకులు విశాలి, అధికార ప్రతినిధి అప్పాసలామ్, డాక్టర్ల విభాగం నాయకురాలు డాక్టర్ లాక్షా నాయుడు, ఆమ్ ఆద్మీపార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

40వ రోజుకు చేరిన ఆందోళన


దీక్షలను విరమించేసిన దృశ్యం

చిక్కడపల్లి: ఇళ్లు కూల్చివేసిన స్థానంలో గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష చేస్తున్న గాంధీనగర్ డివిజన్ స్వామివివేకానందనగర్ బస్తీవాసుల ఆందోళనలు శుక్రవారం నాటికి 40వ రోజుకు చేరాయి. బస్తీ కార్యనిర్వాహక కార్యదర్శి వడ్లపల్లి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో నాయకులు దీక్ష మద్దతు పలికారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు(సోషల్ మీడియా) దోనేటి సత్యం, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, బీజేవైఎం నేతలు డేవిడ్, ప్రశాంత్, సంపత్‌యాదవ్, బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ నగర నాయకులు పులి నవీన్‌కుమార్, బస్తీ నాయకులు ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

సంకీర్తనల్లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట: స్థానిక శ్రీ సాయిశృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సంప్రదాయ సంకీర్తనల్లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. శిక్షణా తరగతులు ప్రతి సోమవారం, గురువారం సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ఉంటాయని అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధా మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణమూర్తి స్వీయ పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతుందని, శిక్షణకు వయోపరిమితి లేదన్నారు. వివరాలకు సెల్: 83749 27736లో సంప్రదించవచ్చు.

దరఖాస్తుల ఆహ్వానం

కాచిగూడ: కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణకు మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీ–సేవా సెంటర్ డైరెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని ప్రత్యేకంగా 'మహి ళా స్వయం ఉపాధి కంప్యూటర్ శిక్షణా పథకం' రూపొందించినట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిక చేసిన 500 మంది మహిళలకు ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా కంప్యూటర్ అప్లికేషన్స్, బ్యాంకింగ్, వివిధ ఆన్‌లైన్ సేవల నిర్వహణలో శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన మహిళలు టీ–సేవ సెంటర్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్: 81799 55744లో తెలుసుకోవచ్చు.

ఆమె బాట.. పూల తోట


గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ కార్యాలయంలో.. పాల్గొన్న సినీనటి దివి



చిక్కడపల్లి పీఎస్‌లో సిబ్బందిని సన్మానించిన సీఐ సీతయ్య

మహిళలు ఏదో ఒక రంగంలో నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థిక పురోగతి సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళా ఉద్యోగులు, కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

–కాచిగూడ/చిక్కడపల్లి/అంబర్‌పేట్/ముషీరాబాద్/నల్లకుంట/సుందరయ్య విజ్ఞాన కేంద్రం


మహిళలను సన్మానిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు


సిబ్బందిని సత్కరిస్తున్న అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు, సిబ్బంది


జీహెచ్‌ఎంసీ మహిళలను సన్మానిస్తున్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమ


అంజయ్యనగర్‌లో.. కేక్ కట్ చేస్తున్న తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ సభ్యురాలు నవనీత


చిక్కడపల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించిన కార్పొరేటర్ పావని


వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి